నరేశ్‌రెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

మరిపెడ/కురవి, అక్టోబర్ 2: మండలంలోని పురుషోత్తమాయగూడెంకు చెందిన నూకల నరేశ్‌రెడ్డి గుండెపోటుతో ఇటీవల హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగితె లుసుకున్నారు. అదేవిధంగా నరేశ్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కురవిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, మక్క గోపన్న, మేక మహిపాల్, కనబోయిన మల్లయ్య, మాపల్లె వేణు, చింతల విక్కి, బట్టు వెంకటేశ్, రాజేశ్‌వర్మ పాల్గొన్నారు.

నరేశ్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు

బలమైన కార్మిక పోరాటాల కోసం విలీనం

తొర్రూరు, అక్టోబర్ 2: దేశంలో రోజురోజుకూ దిగజారుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులను మార్చడానికి బలమైన కార్మిక పోరాటాల కోసం ఐఎఫ్‌టీయూను టీయూసీఐలో విలీనం చేస్తున్నామని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఈ నెల 20న హైదరాబాద్‌లో విలీన సభ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన అనేక హక్కులను మోడీ సర్కారు ఒక్క కలం పోటుతో రద్దు చేయడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు శ్రీరాం పుల్లయ్య, మంగళపల్లి ప్రసాద్, వడ్లకొండ లక్ష్మయ్య, మున్సిపాలిటీ, హమాలి, ఆటో డ్రైవర్స్, రైస్ మిల్ అపరేటర్స్, హైర్ బస్ డ్రైవర్స్, అనుబంధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

తొర్రూరులో విలీన సభ పోస్టర్స్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కుల వివక్షత అంతమే కేవీపీఎస్ లక్ష్యం

తొర్రూరు/మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 2: దేశంలో కుల వివక్షతను అంతం చేయడమే కేవీపీఎస్ లక్ష్యమని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి డొనక దర్గయ్య అన్నారు. బుధవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొర్రూరు, మహబూబాబాద్‌లో సంఘం జెండాను ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు వేర్పుల మహేశ్, మంగళపల్లి ప్రతాప్, వెంకన్న, బాలాజీ, నరేశ్, శేఖర్, రమేశ్, రమేశ్, వీరన్న, రాజు, రవి, యాకయ్య, వెంకన్న, సురేశ్, జావిద్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

దంతాలపల్లి, అక్టోబర్2: గ్రామాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని ఎంపీడీవో వివేక్ రామ్ సూచించారు. బుదవారం మండలంలోని కుమ్మరికుంట్ల, రేపోణి, గున్నెపల్లి, దంతాలపల్లిలో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఎంపీవో అఫ్సర్‌పాషా, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

వితంతువులకు కుట్టుమిషన్ల పంపిణీ

మరిపెడ, అక్టోబర్2: మున్సిపల్ కేంద్రంలోని విద్యా హెర్బ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆవరణలో సంస్థ ఎండీ కోడిముల్లె శాంప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని 30 మంది వితంతువులకు కుట్టు మిషన్లు అందించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎపెనీ నుంచి విషవాయువులు విడుదల అవుతుండడంతో అనారోగ్యానికి గురవుతున్నామంటూ చెప్పడంతో సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఎండీ చెప్పారు. కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, తహసీల్దార్ సైదులు ఉన్నారు.

వితంతువులకు కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

మహబూబాబాద్, కురవి, కేసముద్రం, గార్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..

- ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ
- ఆలయాలు, చెరువు గట్ల వద్ద ఆడిపాడిన మహిళలు
- వర్షంలోనూ ఉత్సాహంగా వేడుకలు
- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 2: బతుకమ్మ.. బతుకమ్మ... ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. రామ రామ రామ ఉయ్యాలో.. రాముడే శ్రీరామ ఉయ్యాలో.. ఏమేమి పువొప్పునే గౌరమ్మ.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మ అంటూ మహిళలు మొదటి రోజు ఉత్సాహంగా ఆడిపాడారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కోలాటాలు ఆడుతూ పాటలు పాడుతూ గౌరీదేవికి పూజలు చేశారు. తమ పసుపు కుంకుమలను పదికాలాల పాటు పచ్చగా కాపాడాలని, పిల్లా పాలల్ని చల్లగా చూడాలని మొక్కుకున్నారు. ముత్తయిదువులు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. అన్ని గ్రామాల్లో చెరువుల వద్ద వేడుకల కోసం పంచాయతీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తొర్రూరు మున్సిపాలిటీలో పెద్ద చెరువు వద్ద వేలాదిగా తరలి వచ్చిన మహిళలు బతుకమ్మ ఆడడంతో సందడి వాతావరణం నెలకొంది. కురవి, సీరోలు మండలాల్లో వర్షం పడడంతో మహిళలు భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో బతుకమ్మ ఆడారు. గూడూరులోని సాయిబాబా, లక్ష్మీనారాయణ స్వామి, శివాలయంలో మహిళలు ఎంగిలిపూల బతుకమ్మను జరుపుకున్నారు. మహబూబాబాద్‌లోని వేణుగోపాల స్వామి ఆలయం, రామచంద్రాపురం కాలనీ, వాసవీ క్లబ్, వెంకటేశ్వర బజార్ వద్ద స్థానిక మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి ఆడి పాడారు. పాత బజార్‌లోని మార్కండేయ గుడి, వివేకానంద సెంటర్‌లో మహిళలు సందడి చేశారు. ఈదులపూసపల్లి రోడ్లో ఉన్న ఎన్టీఆర్ స్టేడి యంలో పట్టణ మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. బయ్యారంలోని శివాలయం, రామాలయం, గాంధీ, బస్టాండ్ సెంటర్‌లో బతుకమ్మ ఆడారు. దంతాలపల్లి మండలంలో వర్షంలోనూ మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ: ఎమ్మెల్యే

తొర్రూరు: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని మాటేడు గ్రామంలో బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని పెద్ద చెరువు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, బాల్క్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, కౌన్సిలర్లు తూనం రోజా, నర్కూటి గజానంద్, భూసాని రాము, శ్రీనివాస రావు, శంకర్, రేవతి, మాధవి, కర్నె నాగజ్యోతి పాల్గొన్నారు.

బతుకమ్మ విగ్రహావిష్కరణ

నర్సింహులపేట: మండల కేంద్రంలో కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూపాల్‌నాయక్ బుధవారం బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రూ. 2.50 లక్షలతో విగ్రహంతోపాటు గంగయ్యకుంట వద్ద దాతల సహకార తో మేట్లు ఏర్పాటు చేశారు. కిసాన్ పరివార్ బాధ్యులు వివేక్, బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు అభినయ్, నరేశ్, చంద్రం ఉన్నారు.

నర్సింహులపేటలో బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న భూపాల్‌నాయక్

నెల్లికుదురులో బతుకమ్మలతో మహిళలు

గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, చిత్రంలో ఎమ్మెల్యే మురళీనాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

గాంధీ మార్గం ఆదర్శప్రాయం

- ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు
- కలెక్టరేట్‌లో మహాత్ముడి జయంతి
- పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్
- ఊరూరా ఘనంగా వేడుకలు
- ఆయా సంఘాలు, పార్టీలు, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో నివాళి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్2: మహాత్మా గాంధీ చూపిన మార్గం ఆదర్శప్రాయం అని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో నిర్వహించిన మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌తో కలిసి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపించారన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ డేవిడ్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, అధికారులు పాల్గొన్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ, ఎమ్మెల్సే మురళీ నాయక్, తదితర ప్రముఖులు పూలమాల వేసి నివాళులర్పించారు. పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మహాత్మా గాంధీ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అదనపు ఎస్పీ చెన్నయ్య, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీకి ఘనంగా నివాళి..

నమస్తే నెట్‌వర్క్: కురవి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు. ఇనుగుర్తిలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, కేసముద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, నాయకులు పాల్గొన్నారు. డోర్నకల్‌లో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం పాల్గొని హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది లక్ష్మణ్, రామన్న, శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. గంగారంలోని ఎంపీడీవో వీరస్వామి, ఎంపీవో, కోమట్లగూడెం కాళోజీ గ్రంథాలయంలో చైర్మన్ సురేశ్, మాజీ ఎంపీటీసీ భూర్క వెంకటయ్య, గూడూరులో ఆర్య వైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షుడు కొండూరి ఉమా మహేశ్వర్, ఆర్యవైశ్య, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. గార్లలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దంతాలపల్లిలో ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంపీవో అఫ్సర్‌పాషా తదితలు పాల్గొన్నారు. పెద్దవంగర మండలంలో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మరిపెడలో మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర కుమారి, కమిషనర్ వెంకటస్వామి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, క్లబ్ అధ్యక్షులు వెంకన్న, మంజులాదేవి ఉన్నారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యుల ఆదేశానుసారం ఖాళీ స్థలాలు, గుట్టల ప్రదేశాల్లో సీడ్స్‌బాల్స్ వెదజల్లారు. నర్సింహులపేటలో డిప్యూటీ తహసీల్దార్ సైదులు, ఎస్సై సురేశ్ పాల్గొన్నారు. తొర్రూరులో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంజి విజయపాల్‌రెడ్డి పాల్గొనగా, యతిరాజారావు పార్కులో వివిధ పాఠశాలల, కరాటే విద్యార్థులతో శాంతి ర్యాలీ నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ అధ్యక్షుడు, ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చింతల సురేశ్, క్లబ్ కార్యదర్శి సరేశ్‌కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 2 : ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో జిల్లా శాఖ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులను పాఠశాలలో సర్దుబాటు చేసే రేషనలైజేషన్ జీవో నంబరు 25ను తప్పనిసరిగా సవరించాలన్నారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా ఉన్న సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ, మిర్యాల సతీశ్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీహరి, రవీందర్, యాకూబ్, రాంజీ, వెంకటరెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి

పోలీసుల అదుపులో బ్యాటరీ దొంగలు

కురవి, అక్టోబర్2: కురవి పోలీసుల అదుపులో బ్యాటరీ, సెంట్రింగ్ రేకుల దొంగతనానికి పాల్పడుతున్న ఐదుగురు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఖమ్మం జిల్లా వైరా ప్రాంతానికి చెందిన ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు బేతోలు పరిసరాల్లో బుధవారం తెల్లవారుజామున దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో వారిని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

కోర్టు స్టేతో కార్యాలయాల ఏర్పాటులో జాప్యం

ఇనుగుర్తి, అక్టోబర్2: మండలానికి ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఏర్పాటు జాప్యానికి కోర్టులో ఉన్న స్టేలే కారణమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీశ్ అన్నారు. ఇనుగుర్తి మండలాన్ని 7 ఎంపీటీసీలతో ఏర్పాటు చేస్తున్నట్లు జీవో జారీ చేయగా, రాజులకొత్తపల్లి, మేచరాజుపల్లి గ్రామాలు మండలంలో కలువమని కోర్టుకు వెళ్లగా స్టే ఇచ్చిందన్నారు. స్టే ముగిసిన అనంతరం మండలానికి ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.

గ్రామసభలో తీర్మానం చేస్తున్న తండావాసులు

ఈ స్పెషల్ ఆఫీసర్ మాకొద్దు

గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్2: మా గ్రామ సమస్యలు పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్ మాకొద్దని మండలంలోని ఇస్లావత్ తండా(ఎస్) గ్రామ పంచాయతీ ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. స్థానిక తండావాసులు భానుచందర్, భద్రు, వెంకన్న, శశి తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం జీపీలో సెక్రటరీ మహమ్మద్ షకీల్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సభకు జీపీ స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ హాజరు కాలేదని పేర్కొన్నారు. గత ఎనిమిది నెలలుగా స్పెషల్ ఆఫీసర్ ఒక్క రోజు కూడా గ్రామానికి వచ్చి ప్రజల సమస్యల ను తెలుసుకోలేదని, సైడ్ కాల్వలు శుభ్రం చేయించలేదని పేర్కొన్నారు. తమ సమస్యలను ఫోన్లో చెప్పినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వెంటనే మరో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని కోరినట్లు తెలిపారు. దీనిపై సెక్రటరీ షకీల్‌ను వివరణ కోరగా గ్రామస్తులు స్పెషల్ ఆఫీసర్ రావడం లేదని ఏకగ్రీవంగా అంగీ కారం తెలపటంతో గ్రామ సభలో తీర్మానం చేసి పైఅధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు.

విద్యార్థులు ఉద్యోగ సాధనకు నడుం బిగించాలి

తొర్రూరు, అక్టోబర్ 2: ప్రస్తుత యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు పోటీపడి సాధించుకోవాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు అన్నారు. ఎస్జీటీ విభాగంలో అమ్మా పురం గ్రామానికి చెందిన మాచర్ల రామ్మూర్తి–శోభ దంపతుల చిన్న కూతురు లక్ష్మీభవానికి జిల్లా మొదటి ర్యాంక్ రావడంతో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, పీఎస్ హెచ్ఎం యాకూబ్‌రెడ్డి, ఉపాధి హామీ ఏపీవో మధు, టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య, అరవింద్, మహబూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నెల్లికుదురు, అక్టోబర్2: చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేశ్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ కవిత(40) మంగళవారం పురుగుల మందు తాగగా, కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్2: టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అభ్యర్థులు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు విడు దల చేసిన మెసేజ్ ప్రకారం ప్రతి ఒక్కరూ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని డీఈవో రాజేశ్వర్ తెలిపారు. బుధవారం మొదటి రోజు పట్టణ కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేశామన్నారు. ఇందులో జిల్లావ్యాప్తంగా 698 మంది అభ్యర్థులకు 198 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ నెల 5 వరకు ఈ సర్టిఫి కెట్ వెరిఫికేషన్ ఉంటుందని, పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్లకు సైతం మెసేజ్ వస్తుందని, వారు కూడా వెరిఫికేషన్‌కు హాజరు కావాలన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

కురవి, అక్టోబర్2: మండలంలోని రాజోలు శివారు హరిదాస్ తండాకు చెందిన ధరావత్ సుధాకర్ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న విజయఫౌండేషన్ అధ్యక్షుడు మాలోత్ రామారావు బుధవారం ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముల తో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

ఏకలవ్య స్కూల్‌ను ప్రారంభించిన ప్రధాని

కొత్తగూడ, అక్టోబర్2: కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జార్ఖండ్ నుంచి వర్చువల్ విధానం ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఏటూరునాగారం ఐటీడీఓ పీవో చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ డేవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యున్నత ప్రమాణాలతో సుమారు రూ. 40 కోట్లతో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కో ఎడ్యుకేషన్ స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. 23 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రస్తుతం 500మంది విద్యార్థులకు విద్యతోపాటు, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీయడానికి అత్యుత్తమమైన విద్యా బోధన అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, మండల ప్రత్యేకాధికారి సురేశ్, జిల్లా పరిషత్ సీఈవో నర్మద, ఆర్సీవో హరి సింగ్, ప్రిన్సిపాల్ అజిత్ కుమార్‌సింగ్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినులు

గాలివాన బీభత్సం

నెల్లికుదురు/నర్సింహులపేట/డోర్నకల్/నెల్లికుదురు/చిన్నగూడూరు, అక్టోబర్ 2: నెల్లికుదురు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురు గాలులతో ఉరుములు, మెరుపులతో సుమారు గంట పాటు వర్షం కురిసింది. భాఈరీ వర్షంతో బతుకమ్మ వే కలు నిర్వహించుకోవడానికి మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నర్సింహులపేట మండల వ్యాప్తంగా భారీ వర్షం పడడంతో బతుకమ్మలతో మహిళలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొకుంది. నర్సింహులపేట నుంచి జయపురం గ్రామానికి వెళ్లే దారిపై చెట్టు కూలిపోవడంతో పాటు విద్యుత్ స్తంభాలు విరగడం, వైర్లు తెగిపోయినట్లు విద్యుత్ అధికారులు చెబుతున్నారు. డోర్నకల్ పట్టణ కేంద్రంతో పాటు గ్రామాల్లో గాలి వాన బీభత్సం సృష్టించింది. బొక్కల కొట్టు వద్ద చెట్టు విరిగి 11 కేవీ విద్యుత్ తీగపై పడింది. దీంతో విద్యుత్ సరాఫరాకు అంతరాయం కలిగింది. అదేవిధంగా ముల్కలపల్లి వద్ద విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. చిన్నగూడూరు మండలవ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, గాలిదుమారంతో వర్షం భారీ పడడంతో చెట్లు విరిగిపడ్డాయి. నాలుగు రోజులుగా ఉక్కపోతతో అల్లాడుతున్న జనాలకు వర్షం ఉపశమనాన్ని కలిగించింది. అటు పత్తి, మిర్చి, వరి పంటలకు జీవం పోసినట్లయిందని రైతులు అనందం వ్యక్తం చేస్తున్నారు. నెల్లికుదురు మండలంలో కురిసిన భారీ వర్షానికి నెల్లికుదురు నుంచి మహబూబాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై భారీ వృక్షం నేలకూలింది. దీంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలన్నీ నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు స్థానికులతో కలిసి రోడ్డుపై నుంచి చెట్టును తొలగించారు.

నెల్లికుదురు: కూలిన వృక్షాన్ని తొలగిస్తున్న పోలీసులు

నర్సింహులపేటలో కురుస్తున్న వర్షం